## ప్రశంసా పత్రాల అందజేత



ప్రశంసా పత్రాలు అందజేస్తున్న కలెక్టర్

బోథ్, మే 6 : పది ఫలితాల్లో 10 జీపీఏ సాధించిన బోథ్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల, ఆదర్శ పాఠశాల విద్యార్థులకు ఆదిలాబాద్ కలెక్టరేట్‌లో సోమవారం కలెక్టర్ రాజర్షి షా ప్రశంసా పత్రాలు అందజేశారు. భవిష్యత్‌లో మంచి మార్కులు సాధించి, లక్ష్యం నెరవేర్చుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. గురుకుల ప్రిన్సిపాల్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌కు అభినందనలు తెలిపారు.

## కొనసాగుతున్న పోస్టల్ ఓటింగ్



ఎదులాపురం : సిరా గుర్తు చూపుతున్న డీఎస్పీ జీవన్ రెడ్డి

నిర్మల్ అర్బన్, మే 6 : నిర్మల్‌లోని ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో సోమవారం నిర్మల్, దిలావర్‌పూర్ పోలీస్ స్టేషన్లకు సంబంధించిన ఎస్ఐలు సుమలత, సుమాంజలి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్నారు.

నిర్మల్ టౌన్, మే 6 : నిర్మల్ ఆర్డీవో కార్యాలయంలో ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు, ఉద్యోగులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ ప్రక్రియను ఆర్డీవో రత్నకళ్యాణి పరిశీలించారు.

**ఆదిలాబాద్‌లో డీఎస్పీ..**

ఎదులాపురం, మే 6 : పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి సోమవారం తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులకు ఎన్నికల సంఘం ముందుగానే పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం అందుబాటులో తీసుకువచ్చిన నేపథ్యంలో తన ఓటును వేశారు.



దిలావర్‌పూర్: సమ్మేళనంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు



తాంసి(తలమడుగు) : మాట్లాడుతున్న బీఆర్ఎస్ ప్రతినిధి కిరణ్ కుమార్



ఉట్నూర్ రూరల్ : కేసీఆర్ ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎంపీపీ



భీంపూర్ : కామట్‌వాడలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# కేసీఆరే శ్రీరామ రక్ష

- ఆయన హయాంలోనే ప్రజలు సంతోషంగా ఉన్నరు
- రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమాన్ని గాలికొదిలింది
- తెలంగాణ ప్రయోజనాల కోసం ఆత్రం సక్కును గెలిపించాలి
- ఆదిలాబాద్ జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్
- లోక్‌సభ నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

నార్నూర్, మే 6 : తెలంగాణ రాష్ట్రానికి కేసీఆరే శ్రీ రామ రక్ష అని, ఆయన హయాంలోనే అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని ఆదిలాబాద్ జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్ స్పష్టం చేశారు. నార్నూర్ మండలంలోని చోర్‌గావ్ గ్రామంలో సోమవారం స్థానిక నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటేస్తే బతుకులు ఆగమేనని అన్నారు. ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో హామీలను అమలు చేస్తామని చెప్పిన ప్రభుత్వం, ఐదు నెలలు దాటినా పట్టించుకోవడం లేదని విమర్శించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఢిల్లీలో కొట్లాడేందుకు ఆదిలాబాద్ ఎంపీగా ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జాదవ్ శ్రీరామ్‌నాయక్, నార్నూర్ సహకార సంఘం ఇన్‌చార్జి చైర్మన్ ఆడే సురేశ్, రాథోడ్ సుభాష్, మాజీ ఎంపీటీసీ రాథోడ్ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఉట్నూర్ రూరల్, మే 6 : ఉట్నూర్ మండలం హస్నాపూర్‌లో జడ్పీటీసీ చారులత రాథోడ్ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉపాధి కూలీలకు నీళ్లు అందించి, బీఆర్ఎస్ కరపత్రాలు అందించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాదవ్ అజయ్, ఎస్‌కే రవూఫ్, న్యాను, జాదవ్ సుభాష్, రాథోడ్ వామన్ పాల్గొన్నారు.

అలాగే లక్షటిపేట్, కామాయిపేట్, బాబాపూర్, చిన్నూగూడ, పాటగూడ, ముసల్‌పాడ్ గ్రామాల్లో ఎంపీపీ పంద్ర జైవంత్‌రావ్ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామస్తులతో మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటు వేసి, ఆత్రం సక్కును గెలిపించాలని కోరారు. అనంతరం బాబాపూర్ మాజీ సర్పంచ్ దేవ్‌రావు, మాజీ ఉప సర్పంచ్ మనోజ్ కుమార్, గ్రామ పటేల్ శివకుమార్‌తో పాటు పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యుడు రషీద్, బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు సింగారే భరత్, సీనియర్ నాయకుడు దావుల రమేశ్, మరప బాజీరావు, కేంద్రే రమేశ్, కాటం రమేశ్, సాయి కుమార్, చంద్రకాంత్ గ్రామస్తులు పాల్గొన్నారు.

**సక్కు గెలుపు అభివృద్ధికి మలుపుకావాలి**

దిలావర్‌పూర్, మే 6 : బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు గెలుపునకు ఉమ్మడి జిల్లా అభివృద్ధికి మలుపుకావాలని జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు డాక్టర్ సుభాష్‌రావు, బీఆర్ఎస్ మండల నాయకుడు ఏలాల చిన్నరెడ్డి అన్నారు. నిర్మల్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. అంతకుముందు వారు వివిధ గ్రామాల్లో పార్టీ ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో గుండంపల్లి గంగారెడ్డి, మాజీ సర్పంచ్‌లు విఠల్, జాన్ సత్య, బొల్ల ఆనందం, గోవిందుల మధు, హస్సేన్, రాథోడ్ అశోక్, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నార్నూర్ : చోర్‌గావ్‌లో గ్రామస్తులతో కలిసి కరపత్రాలు చూపుతున్న జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్

**దేవాపూర్‌లో..**

తాంసి(తలమడుగు), మే 06 : తలమడుగు మండలం దేవాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ బోథ్ నియోజకవర్గ ప్రతినిధి మొట్టె కిరణ్ కుమార్ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఎన్నికల పండుగ వస్తే ఓట్లు దండుకోవడానికి కాంగ్రెస్, బీజేపీలు వస్తాయని, ఆ రెండూ ఒకటేనని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ వెంకటేశ్, నాయకులు రాగి రాంకిషన్, అభిరాం రెడ్డి, సుదర్శన్ రెడ్డి, అబ్దుల్లా, మున్న, నారాయణ పాల్గొన్నారు.

**భీంపూర్‌లో..**

భీంపూర్, మే 6 : భీంపూర్ మండలం కామట్‌వాడ, గోవింద్‌పూర్ తదితర గ్రామాల్లో జడ్పీటీసీ కుమ్ర సుధాకర్ నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు విజయం ఖాయమని, భారీ మెజారిటీకి అందరూ సహకరించాలని కోరారు. ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. మండల కన్వీనర్ మేకల నాగయ్య, నాయకులు అనిల్, జీ నరేందర్, మడావి లింబాజీ, ఎం కల్పాప్‌యాదవ్, మల్లెల స్వామి, గొల్లి లస్మన్న, బొంత నితిన్, అఫ్రోజ్, భోజన్న యాదవ్, ముకుంద సంతోష్ తదితరులున్నారు.

**సమావేశానికి తరలిన బీఆర్ఎస్ నాయకులు**

సారంగాపూర్, మే 6 : నిర్మల్‌లోని దివ్యగార్డెన్ సోమవారం నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ బూత్‌లెవల్ కార్యకర్తల సమావేశానికి మండల నాయకులు తరలివెళ్లారు. వెళ్లిన వారిలో మాజీ సర్పంచ్‌లు దేవిశంకర్, జీవన్‌రావు, రైతుబంధు సమితి మాజీ మండల కో-ఆర్డినేటర్ ఇప్ప మధుకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రాథోడ్ దత్తురాం, నాయకులు మల్లేశ్, రాంరెడ్డి, లక్ష్మీనారాయణగౌడ్, భోజన్న, శ్రీనివాస్‌రెడ్డి, ప్రవీణ్, రాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వెంకటరమణతో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

## బోథ్ ఎమ్మెల్యే పరామర్శ

బోథ్, మే 6 : మండలంలోని కన్గుట్ట గ్రామానికి చెందిన కుమ్మరి వెంకటరమణ మాతృమూర్తి ఇటీవలే మృతి చెందారు. కాగా, సోమవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వారి ఇంటికి వెళ్లి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలు తెలుసుకున్నారు. ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట ఎంపీపీ తుల శ్రీనివాస్, నాయకులున్నారు.

## గంజాయి స్వాధీనం

తాంసి(భీంపూర్), మే 6 : భీంపూర్ మండలం బెల్సరిరాంపూర్‌లో భీంరావ్, దాంజీ వద్ద 5 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు సీఐ సాయినాథ్ తెలిపారు. ఆయన తెలిపి వివరాల ప్రకారం.. గంజాయి అమ్ముతున్నారన్న సమాచారం మేరకు భీంపూర్ ఎస్ఐ ప్రదీప్‌కుమార్ తన సిబ్బందితో కలిసి సోమవారం తనిఖీ చేశారు. ఇద్దరినీ అదుపులోకి తీసుకొని, వారి వద్ద 5.118 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. దాని విలువ రూ.1,28,000 ఉంటుందని తెలిపారు. నిందితులపై ఎన్‌డీపీఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు.

## ఓటరు స్లిప్పులు తీసుకోండి

ఎదులాపురం, మే 6 : ఓటరు స్లిప్‌లు తీసుకొని వారు మంగళ, బుధవారాల్లో స్థానిక బూత్‌స్థాయి అధికారిని సంప్రదించి, తీసుకోవాలని ఆర్డీవో వినోద్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓటరు తమ ఓటు హక్కు వినియోగించుకునే కేంద్రం వద్దనే బూత్ లెవల్ అధికారి పేరు, మొబైల్ నంబర్ తదితర వివరాలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. ఇప్పటి వరకు పోస్టల్ బ్యాలట్ ద్వారా 1514 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని వివరించారు. పోస్టల్ బ్యాలట్‌కు రెండు రోజులే సమయం ఉన్నందున ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు, పోలీసులు, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## దుండగులను శిక్షించాలి

నిర్మల్ అర్బన్, మే 6 : ఖానాపూర్ న్యాయస్థానంలో న్యాయవాదిపై దాడి చేసిన ఇద్దరు దుండగులను కఠినంగా శిక్షించాలని సోమవారం నిర్మల్ జిల్లా కేంద్రంలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షురాలు కవితా రెడ్డి, ప్రధాన కార్యదర్శి వోస మహేందర్ మాట్లాడుతూ.. న్యాయవాదులకు రక్షణ కల్పించాలని, న్యాయవాద ప్రొటెక్షన్ యాక్ట్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. న్యాయవాదులు శ్యామ్ సుందర్ రెడ్డి, గంగాధర్, రమణా రావు, నరేందర్, రమణ, ఉమ, మధుకర్, రాజు, సాయికుమార్ పాల్గొన్నారు.

ఎదులాపురం, మే 6 : ఆదిలాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహిష్కరించారు. ఆ అసోసియేషన్ అధ్యక్షుడు ఎర్రాల నగేశ్, న్యాయవాదులు పాల్గొన్నారు.

## యువకుడి ఆత్మహత్య

సోన్, మే 6: సోన్‌లో బతుకుదెరువు కోసం రాజస్థాన్ రాష్ట్రం నుంచి పది సంవత్సరాల క్రితం జోగేంద్ర (30) వచ్చి నివసిస్తున్నాడు. యువకుడు అప్పటి నుంచి సోన్‌లో హోటల్ నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ప్రతి నెల చిట్టీలను నడుపుతూ ఉన్నాడు. ఇందులో నష్టం రావడంతో వారికి డబ్బులు ఎలా చెల్లించాలని మనస్థాపం చెంది ఆదివారం రాత్రి తాను ఉంటున్న ఇంటిలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. జోగేంద్రకు భార్య, ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## వడదెబ్బపై అవగాహన

భైంసాటౌన్, మే 6 : వానల్‌పాడ్, మహాగాం గ్రామాల్లో సోమవారం ఆరోగ్య సిబ్బంది, మండలాధికారులు ఉపాధి హామీ కూలీలకు వడదెబ్బ లక్షణాలు, జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. వేసవిలో ఎండల తీవ్రత ఎక్కువ ఉన్నందున ఉదయం 10 గంటలలోపు పనులు ముగించుకోవాలని సూచించారు. తరచుగా ఓఆర్ఎస్ నీరు తాగాలని సూచించారు. ఎంపీవో మోజమ్ హుస్సేన్, ఏపీవో శివలింగం, కార్యదర్శి చాట్ల గాయత్రి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కలను సంరక్షించాలి

ఖానాపూర్ రూరల్, మే 6: మండలంలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన నర్సరీల్లో పెంచుతున్న మొక్కలను వేసవి బారిన పడకుండా సంరక్షించాలని ఎంపీపీ మోహిద్ సిబ్బందికి సూచించారు. ఖానాపూర్ మండలం సత్తనపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన నర్సరీలో పెంచుతున్న మొక్కలను ఆయన పరిశీలించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి అక్షిత, ఫిల్డ్ అసిస్టెంట్ గంగాధర్ ఉన్నారు.

## అగ్ని ప్రమాదంలో ఆస్తి నష్టం

నిర్మల్ అర్బన్, మే 6 : నిర్మల్‌లోని బాగులవాడ వాల్మీకి నగర్ కాలనీలో సోమవారం షార్ట్ సర్క్యూట్‌తో గంగయ్య ఇంటికి నిప్పు అంటుకుంది. స్థానికులు మంటలను ఆర్పి వేశారు. నిత్యావసరసర సరుకులు, సామగ్రి దగ్ధమై, సుమారు రూ.1.50 లక్షల నష్టం వాటిల్లినట్లు బాధితులు తెలిపారు.

## హోటల్‌లో చోరీ

ఎదులాపురం, మే 6 : ఆదిలాబాద్ పట్టణంలోని ఓ హోటల్లో ముచ్చటగా మూడుసార్లు దొంగతనం జరిగింది. తాజాగా సోమవారం తెల్లవారుజామున మైనర్ బాలుడు హోటల్లోకి చొరబడి, దొంగతనానికి పాల్పడ్డాడు. కౌంటర్‌లోని రూ.8 వేలతో పాటు, సెల్‌ఫోన్ చోరీ చేసినట్లు సీసీ కెమెరాల్లో రికార్డయ్యింది. యజమాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు వన్ టౌన్ సీఐ కే సత్యనారాయణ తెలిపారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ

దస్తురాబాద్, మే 6 : మండలంలోని దేవునిగూడెంలో బక్కన్న, భూత్కుర్‌లో బీఆర్ఎస్ నాయకులు తిరుపతి తల్లి, కన్నె నర్సయ్య తల్లి ఇటీవల మృతి చెందారు. బాధిత కుటుంబ సభ్యులను సోమవారం బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్ నాయక్, మండల ఇన్‌చార్జి భూక్యా జానుబాయి పరామర్శించారు. రాంపూర్, పెర్కపల్లెలో అనారోగ్యంతో బాధపడుతున్న కొయ్యడి రాజేశ్, మునిందర్, లచ్చన్నను పరామర్శించారు. వారి వెంట ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## నాణ్యతతో పనులు చేయాలి

దస్తురాబాద్, మే 6 : అమ్మ ఆదర్శ పాఠశాలలో అభివృద్ధి పనులను నాణ్యతతో చేయాలని ఎంపీడీవో రమేశ్ అన్నారు. దేవునిగూడెం, పెర్కపల్లె గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో కొనసాగుతున్న పనులను సోమవారం ఆయన పరిశీలించారు. అనంతరం దేవునిగూడెంలో నర్సరీని పరిశీలించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, వీవోఏ శైలజ ఉన్నారు.

## 'నీట్' బాగా రాయలేదని..

- ఇంటిలో ఉరి వేసుకుని విద్యార్థి ఆత్మహత్య



సనత్‌కుమార్(ఫైల్)

ఇంద్రవెల్లి, మే 6 : ఏమాయికుంట పంచాయతీ పరిధి గలియబాయితండాకు చెందిన సనత్‌కుమార్(17) నీట్ పరీక్ష బాగా రాయలేదని ఆత్మహత్య చేసుకున్నాడు. కాగ్నే డిగాంబర్-గీత దంపతుల కొడుకు కాగ్నే సనత్‌కుమార్ ఆదివారం ఆదిలాబాద్‌లోని ఓ పరీక్షా కేంద్రంలో నీట్ పరీక్ష రాశాడు. బాగా రాయకపోవడంతో ఉత్తీర్ణత సాధిస్తానో లేదో అని మనస్తాపం చెందాడు. సోమవారం ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కొన ఊపిరితో ఉండగా.. కుటుంబ సభ్యులు గమనించి, ఉట్నూర్ ప్రభుత్వ దవాఖానకు తరలిస్తుండగా, మార్గ మధ్యంలో మృతి చెందాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సునీల్ తెలిపారు.

## శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



శిబిరాన్ని ప్రారంభిస్తున్న మనోహర్

ఇంద్రవెల్లి, మే 6 : గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అదనపు డీఎంహెచ్‌వో కుడిమేత మనోహర్ సూచించారు. మండలంలోని ఈశ్వర్‌నగర్ సబ్‌సెంటర్ పరిధి దోడంద గ్రామంలో సోమవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు శ్రీకాంత్, ఎండీ జనరల్ సర్జన్ సాయినాథ్, సందీప్, అమ్రిన్ షరీఫ్, వైద్య సిబ్బంది తులసీదాస్, శ్రీనివాస్, కైలాష్, రమేశ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పాడె మోసిన జడ్పీ చైర్మన్

నార్నూర్, మే 6 : నార్నూర్ మండలం తాడిహత్నూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ రాథోడ్ బిక్కు అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా, సోమవారం అంత్యక్రియలు నిర్వహించారు. జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్ పాల్గొన్నారు. పాడె మోశారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. రాథోడ్ బిక్కు మృతి గల కారణాలను కుటుంబీకులను అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఇక్కడ మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్, నార్నూర్ వైస్ ఎంపీపీ జాదవ్ చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ రాథోడ్ మధుకర్ తదితరులున్నారు.



ఎంపీటీసీ బిక్కు పాడెను మోస్తున్న జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్

# పరిసరాలను శుభ్రంగా ఉంచాలి



వాటర్ ట్యాంక్‌ను పరిశీలిస్తున్న ఇన్‌చార్జి డీపీవో

ఇచ్చోడ, మే 6 : పరిసరాలను శుభ్రంగా ఉంచాలని పంచాయతీ సిబ్బందికి ఇన్‌చార్జి డీపీవో ఫణీందర్ సూచించారు. మండలకేంద్రంలో సోమవారం ఆయన పర్యటించారు. అక్కడక్కడా చెత్త కనబడడంతో ట్రాక్టర్‌తో తొలగించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఆయన వెంట ఎంపీడీవో లక్ష్మణ్, ఎంపీవో సాయి ప్రసాద్, ఈవో సూర్య ప్రకాశ్ ఉన్నారు.

## ఆత్రం సుగుణ ఎన్నికల ప్రచారం

ఇంద్రవెల్లి, మే 6 : ఇంద్రవెల్లి మండలం హీరాపూర్, వడగాం, దస్నాపూర్, మారుతిగూడ, దస్నాపూర్‌గూడ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ మండలాధ్యక్షుడు ముకాడే ఉత్తం, మాజీ మండలాధ్యక్షులు సోమోరే నాగోరావ్, మీర్జా యాకుబ్‌బేగ్, పట్టణాధ్యక్షుడు ఎండీ జహీర్, నాయకులు ఉత్తమ్ కాంబ్లే, లహుదాస్, నాగ్‌నాథ్, ఎండీ జునైద్, కాంబ్లే అతీశ్‌కుమార్, సురేజ్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

తాంసి, మే 6 : కప్పర్లలో కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేశారు. ఎంపీపీ మంజుల శ్రీధర్ రెడ్డి, ఎంపీటీసీ భాగ్యలక్ష్మి సంతోష్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ధనుంజయ్, కన్వీనర్ నారాయణ, కారం దేవీదాస్, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

తాంసి(తలమడుగు), మే 6 : మండలంలోని భరంపూర్, నర్సాపూర్, మద్నాపూర్, కొలంగూడ, నందిగామ, న్యూ నందిగామ, రేకులగూడ ఆదివాసీ గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. జడ్పీటీసీ గోక గణేశ్ రెడ్డి, ఎంపీపీ కల్యాణం లక్ష్మీ రాజేశ్వర్, మాజీ జడ్పీటీసీ బాబన్న, సింగిల్ విండో మాజీ చైర్మన్ ప్రకాశ్‌రావ్, ఎంపీటీసీ వెంకన్న యాదవ్, పోశెట్టి, సళ్ల దేవన్న, రావుల నారాయణ, పీఏసీఎస్ డైరెక్టర్ ప్రతాప్, బాపురావ్ వసంత్, రాము, నర్సయ్య పాల్గొన్నారు.

జైనథ్, మే 6 : మండలంలోని సిర్సన్న, గూడ, భోరజ్, రాంపూర్ గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. పార్టీ ఆదిలాబాద్ ఇన్‌చార్జి కంది శ్రీనివాస్ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, కాంగ్రెస్ నాయకులు తుమ్మల వెంకట్ రెడ్డి, గడ్డం జగదీష్ రెడ్డి, సురేందర్ రెడ్డి, ప్రభాకర్, రమేశ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజేశ్ ఎన్నిక

నేరడిగొండ, మే 6 : ఫార్మాసిస్ట్‌ల సంఘం ఫైనాన్స్ సెక్రటరీగా జాదవ్ రాజేశ్‌ను సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఫార్మాసిస్ట్‌ల హక్కులు, సభ్యుల సహకారంతో సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని, రాష్ట్ర వ్యవస్థాపకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# చెయ్యి గుర్తు.. 'గాడిద గుడ్డు'గా మారిందా?



ఉట్నూర్ : మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్

ఉట్నూర్, మే 6 : కాంగ్రెస్ పార్టీ గుర్తు.. 'గాడిద గుడ్డు'గా మారిందా..? అని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ విమర్శించారు. మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్ నివాసంలో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్.. అమలు కానీ హామీలు ఇచ్చి గద్దెనెక్కిందని మండిపడ్డారు. ప్రజలు ప్రశ్నిస్తారన్న నెపంతోనే రేవంత్ రెడ్డి తన నెత్తిన గాడిద గుడ్డు బొమ్మ పెట్టుకొని ప్రచారం చేస్తున్నాడని, వారి గుర్తు 'గాడిద గుడ్డు'గా మారిందని ఎద్దేవా చేశారు. ఇప్పటి వరకు కేంద్రం రాష్ట్రానికిరూ.10 లక్షల కోట్లు ఇచ్చిన విషయం కూడా సీఎంకు తెలియకపోతే ఎలా అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ బాలాజీ, రితేశ్ రాథోడ్, అశోక్, కొండేరి రమేశ్, శేఖర్, రాజేశ్వర్, మయూర్, కొమ్ము రాంచందర్, కందుకూరి రమేశ్, ఆశన్న, బొడ్డు కిరణ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

బోథ్, మే 6 : మర్లపల్లి, పట్నాపూర్, నక్కలవాడ గ్రామాల్లో బీజేపీ నాయకులు ప్రచారం నిర్వహించారు. మండలాధ్యక్షుడు బోరే రవీందర్, పీఏసీఎస్ చైర్మన్ ప్రశాంత్, మాజీ ఎంపీపీ కిషన్, మాజీ ఎంపీటీసీ భోజన్న, నాయకులు రమేశ్, తుకారాం, నారాయణ పాల్గొన్నారు.

తాంసి, మే 6 : మండలంలోని బండల్ నాగపూర్, సవర్గామ గ్రామాల్లో బీజేపీ నాయకులు ప్రచారం నిర్వహించారు. జడ్పీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు తాటిపల్లి రాజు, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సామ సంతోష్ రెడ్డి, కన్వీనర్ ప్రవీణ్ రెడ్డి, యువ మోర్చా అధ్యక్షుడు కిరణ్, నాయకులు సదానందం, నారాయణ, అలకట్ల విలాస్, పోచన్న, వెంకన్న పాల్గొన్నారు.

బజార్‌హత్నూర్, మే 6 : బజార్‌హత్నూర్ మండలంలోని బుర్కపల్లి, దాబాడి, గోకొండ గ్రామాల్లో బీజేపీ నాయకులు ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ పోరెడ్డి శ్రీనివాస్, నాయకులు వెంకన్న, అల్కె గణేశ్, నానం రమణ, చట్ల ఉత్తం, సూది నందు, ధనుంజయ్, తడక శ్రీనివాస్, సుందర్‌సింగ్, జాంసింగ్ తదితరులు పాల్గొన్నారు.

ముథోల్, మే 6 : ముథోల్‌లోని పలు కాలనీల్లో బీజేపీనాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు పోతన్న, మండల ఇన్‌చార్జి రమేశ్, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు దీపాలి, నాయకులు శ్రీనివాస్, పోతన్న పాల్గొన్నారు.

భైంసా, మే 6: పట్టణంలోని నేతాజీనగర్, సిద్దార్థనగర్‌లో బీజేపీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు నారాయణ్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఎనుపోతుల మల్లేశ్, బాలాజీ సూత్రావే, అల్లం దిలీప్, పోశెట్టి పాల్గొన్నారు.

కుంటాల, మే 6 : మండలంలోని వెంకూరు, కుంటాలలో బీజేపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు జక్కుల గజేందర్, కిసాన్ మోర్చా నాయకుడు తాటి శివ, మండల ప్రధాన కార్యదర్శి సూర్యవంశీ సాయి, మహిళా మోర్చా మండలాధ్యక్షురాలు స్వప్న, మాధవ రావు, కుమ్మరి గజేందర్, బాజీరావ్, గోవింద్ రావ్ పాల్గొన్నారు.

తానూర్, మే 6 : దహగాం గ్రామంలో బీజేపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వ్యవసాయ క్షేత్రంలో పని చేస్తున్న ఉపాధి కూలీలను ఓటు అభ్యర్థించారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు యాతలం చిన్నారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో దంపతుల ఆత్మహత్య

- భార్య మృతి, చికిత్స పొందుతున్న భర్త



పుష్పలత (ఫైల్)

నిర్మల్ అర్బన్, మే 6 : ఆర్థిక ఇబ్బందులు భరించలేక దంపతులు ఆత్మహత్య చేసుకున్న ఘటన నిర్మల్‌లో చోటు చేసుకుంది. పట్టణ ఎస్ఐ రాజేశ్వర్ గౌడ్ వివరాల ప్రకారం.. నిర్మల్‌లోని ప్రియదర్శిని నగర్ కాలనీకి చెందిన గాందేవార్ కృష్ణమూర్తి-పుష్పలత దంపతులకు ముగ్గురు సంతానం ఇద్దరు కూతుర్లు, కుమారుడు ఉన్నారు. కుమారుడు బెంగళూర్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. కృష్ణమూర్తి ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా సోమవారం ఉదయం స్థానిక బంగల్‌పేట్ కాలనీలోని వినాయక్ సాగర్‌లో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారు. స్థానికులు గమనించి వారిని బయటకు తీసుకువచ్చారు. పుష్పలత మృతి చెందగా..భర్త కృష్ణమూర్తి ప్రాణాపాయ స్థితిలో ఉండగా వెంటనే జిల్లా ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## న్యాక్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ

భైంసా, మే 6 : భైంసాలో న్యాక్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ, యువకులకు మూడు నెలలు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు న్యాక్ జిల్లా అధికారి రమేశ్, నాగేంద్రన్ ఒక ప్రకటనలో తెలిపారు. 18 నుంచి 35 ఏళ్ల వయస్సులోపు వారికి ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్, ప్లం బరింగ్ శానిటేషన్‌పై శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, శిక్షణ సమయంలో భోజనం, యూనిఫామ్స్, బుక్స్ ఉచితంగా అందిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

**CHANGE OF NAME**

I, KARAWADIA DEVAN KUMAR PATEL S/o. KARAWADIA KISHORE KUMAR R/o. 4-2-345/1, Ranisatiji Colony, Adilabad is hereby declare that hence I shall known as "KALAVADIYA DEVAN KUMAR" as per all id proofs holding Passport No.N1428342 Dt. 29.07.2015 to 28.07.2025 issued at Hyderabad. Hence Declared.

**CHANGE OF NAME**

I, PATEL PRIYA W/o. KALAVADIYA DEVAN KUMAR R/o. H.No. 4-2-345/1, Ranisatiji Colony, Adilabad is hereby declare that hence I shall be known as "KALAVADIYA PRIYA" By virtue of Marriage Holding Passport No. H5156825 Dt.28.08.2009 To 27.08.2019 Issued at Hyderabad Hence Declared.

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆదిలాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677